జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



# విజయోత్సవ సభ లా సాగిన వైసిపి ఎన్నికల ప్రచారం.





- వైసిపి అభ్యర్థులకు అడుగడుగున బ్రహ్మరథం పట్టిన ప్రజలు
- నగర కార్పొరేషన్ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యం.
- వైఎస్ఆర్సిపి పార్టీ సీనియర్ నాయకులు జూపూడి ప్రభాకర్. ఎమ్మెల్సీ పర్వత్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి.

**నెల్లూరు, అక్టోబర్ 25, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

పట్టణంలోని చిల్డ్రన్ పార్క్ రోడ్డు ఆంజనేయ స్వామి టెంపుల్ వద్ద 21 వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి సగిలి అరుణ, మేయర్ అభ్యర్థి ఆనం విజయ్ కుమార్ రెడ్డి గార్లతో కలసి ఎన్నికలప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో జరిగిన రోడ్డు షో లో పార్టీ సీనియర్ నాయకుడు జూపూడి ప్రభాకర్, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మేయర్ అభ్యర్థి ఆనం విజయ్ కుమార్ రెడ్డి, కార్పొరేటర్ అభ్యర్థి సగిలి అరుణ అవార్డు ప్రజలు బ్రహ్మరథం

పట్టారు. అడుగడుగునా పూల వర్షం కు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను వారు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు జూపూడి ప్రభాకర్ మాట్లాడుతూ నగరంలో వైసీపీ చేసిన అభివృద్ధిని వివరిస్తూ నగర ప్రజలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేసిన మేలులు తెలియజేశారు. నవంబర్ 1న జరగబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మేయర్ అభ్యర్థి విజయ్ కుమార్ రెడ్డిని, కార్పొరేటర్ అభ్యర్థి, సగిలి అరుణ ను గెలిపించాలని వారువిజ్ఞప్తి చేశారు. మేయర్ గా విజయ్ కుమార్ రెడ్డి, కార్పొరేటర్ గా సగిలి అరుణ గెలిపించుకుంటే నెల్లూరు నగర అభివృద్ధి తో పాటు ఈ ప్రాంత ప్రజా సమస్యలు వేగంగా పరిష్కరించేందుకు వీలు కలుగుతుందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే సముచిత న్యాయం, గౌరవం దక్కుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ ప్రాంత వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.